జగనన్న సురక్షతో అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి



లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ మురుగుడు, ఆప్కో చైర్మన్ చిరంజీవి



పత్రాలు అందజేస్తున్న సమన్వయకర్త సురేష్‌కుమార్, జెడ్పీటీసీ సభ్యురాలు కత్తిరేణమ్మ

మంగళగిరి: జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూర్చడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే), ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు అన్నారు. నగరంలోని గాలిగోపురం వద్ద గల రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు కళావేదికలో ఇస్లాంపేట 8వ సచివాలయం సిబ్బంది ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవిలు పాల్గొని లబ్ధిదారులకు పలు ధృవీకరణ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు సత్యనారాయణ, బాబు, అడిషనల్ కమిషనర్ హేమమాలిని తదితరులు పాల్గొన్నారు.

ఫిరంగిపురం: పేదలకు సంక్షేమ పథకాల ద్వారా న్యాయం జరిగిందని, అది ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని వైఎస్సార్ సీపీ తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్ అన్నారు. మండలంలోని నుదురుపాడు సచివాలయం వద్ద శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ధ్రువ పత్రాలు అందజేశారు. జెడ్పీటీసీ సభ్యురాలు దాసరి కత్తిరేణమ్మ, సర్పంచ్ జి.నాగమల్లేశ్వరి, పార్టీ మండల అధ్యక్షుడు మార్పుల శివరామిరెడ్డి, ప్రత్యేకాధికారి యుగంధర్ కుమార్, తహసీల్దార్ పద్మనాభుడు పాల్గొన్నారు.

చదువుతోనే పేదరికం దూరం



డిజిటల్ క్లాసులను విద్యార్థినులతో ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ మురుగుడు

మంగళగిరి: చదువుతోనే పేదరికం దూరమవుతుందని, విద్యకు పేదరికం అడ్డు కాకూడదని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే), ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు అన్నారు. శుక్రవారం నగరంలోని వీవర్స్ కాలనీ ఎంటీఎంసీ హైస్కూల్ ఆవరణలో అమ్మ ఒడి నాలుగో విడత కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ప్రవేశపెట్టి ఎంతో మంది విద్యార్థులను డాక్టర్లు, ఇంజినీర్లుగా తీర్చిదిద్దిన ఘనత దక్కించుకున్నారని గుర్తు చేశారు. తండ్రి ఆశయ సాధన కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యారంగంలో సమూలమైన మార్పులు తీసుకువచ్చేందుకు నిర్ణయించుకున్నారన్నారు. తొలుత స్కూల్ ఆవరణలోని ప్రగడ కోటయ్య, దామర్ల కాంతారావు విగ్రహాలకు ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ మురుగుడు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం డిజిటల్ క్లాస్ రూమ్‌లను విద్యార్థుల చేతుల మీదుగా ప్రారంభింపజేశారు. కార్యక్రమంలో ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి, ఎంఈఓలు సత్యనారాయణ, బాబు, పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లిరూరల్: దుగ్గిరాల జిల్లా పరిషత్ పాఠశాలలో శుక్రవారం అమ్మ ఒడి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవిలతో కలసి పాల్గొని చిన్నారుల తల్లులకు చెక్కులు అందజేశారు. 4వ విడత అమ్మ ఒడి కింద దుగ్గిరాల మండలంలో సుమారు 578 మంది తల్లులకు రూ.7 కోట్ల 62 లక్షలు జమచేశారు. కార్యక్రమంలో దుగ్గిరాల ఎంపీపీ దానబోయిన సంతోషరూపవాణి, జెడ్పీటీసీ సభ్యురాలు మేకతోటి అరుణ, మార్కెట్ యార్డు చైర్మన్ ఎస్‌కె బాజి, తహసీల్దార్ మల్లేశ్వరి, ఎంపీడీఓ కుసుమ శ్రీదేవి, ఎంఈఓలు కాజా శ్రీనివాసరావు, కాజా లక్ష్మీనారాయణ, యార్డు చైర్మన్ షేక్ బాజీ, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.